# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 27.07.2025 | 24 క్యారెట్లు 9,993.00 | కిలో వెండి 1,26,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:209

www.vishalabharati.com

## వర్షాన్ని లెక్కచేయని సేవా ధనులు



4 లో







### రాష్ట్ర రాజకీయాల్లో

# బీసీ వర్సెస్ VS బనకచర్ల..!

- తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు
- హైకోర్టు ఆదేశాలతో కచ్చితంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి
- అస్త్రశస్త్రాలతో లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు
- బీసీ అజెండాతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్
- హిందూ- ముస్లిం సెంటిమెంట్‌తో బీజేపీ
- చంద్రబాబు, బనకచర్లతోనే బీఆర్ఎస్ రాజకీయం

తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. హైకోర్టు ఆదేశాలతో కచ్చితంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే అస్త్రశస్త్రాలతో పార్టీలు లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. పార్టీలకు ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు ఎత్తుకుపైఎత్తులు వేస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీలు రెండు అజెండాలతో ముందుకు వెళ్తున్నాయి. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో



# గ్లోబల్ స్టార్‌గా ప్రధాని మోదీ

**ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వే**

- ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతం
- బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ హర్షం

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో

## మావోయిస్టు అగ్రనేత దంపతుల లొంగుబాటు

2 లో

- 34 సంవత్సరాలుగా మావోయిస్ట్ పార్టీలోనే
- చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో  కీలకం
- తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్ కమలేశ్
- కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు,అరుణపై రూ.5 లక్షల రివార్డు
- లొంగిపోయిన దంపతులకు  ఒక్కొక్కరికి రూ.20,000 చెక్కులను అందజేత
- ఏపీ అభివృద్ధిలో మావోయిస్టులు భాగస్వామ్యం కావాలి
- మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తే... ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



విశాలభారతి, స్టేట్ బ్యూరో: గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్



# నీళ్ల కోసం మరో తెలంగాణ ఉద్యమం

- బనకచర్ల ప్రాజెక్టుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్
- బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయి

మిగతా 2 లో

### గోవా గవర్నర్‌గా

# అశోక్ గజపతిరాజు ప్రమాణం

- దర్బార్ హాల్‌లో బాధ్యతల స్వీకరణ
- వివాదరహితుడైన రాజకీయవేత్తగా ఆయనకు పేరు
- గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా విజయం
- ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించారు
- అశోక్ గజపతి రాజుకు ఘన స్వాగతం



విశాలభారతి, స్టేట్ బ్యూరో: గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు బాధ్యతలు స్వీకరించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో ప్రమాణస్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే శనివారం ఉదయం 11.30 గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమానం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పథకంపై తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల  సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆగస్టు 15వ తేదీలోగా కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల

### నిరుపేదలకు

# డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

- ఆగస్టు 15వ తేదీలోగా కేటాయించాలి
- అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేయండి
- అన్ని జిల్లా కలెక్టర్లులకు మంత్రి ఆదేశం
- త్వరలోనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
27.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## వానాకాలం అపాయం.. రైతన్నలు జాగ్రత్త!



**కురవి, విశాలభారతి:**
మండల రైతులకు వానాకాలం నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలపై ఆర్ఐ రవికుమార్ ముఖ్య సూచనలు చేశారు. వర్షాలు, గాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడే ప్రమాదం అధికంగా ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్ దగ్గరకు వెళ్లకూడదన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలని సూచించారు. తడి చేతులతో మోటార్లను ఆన్ చేయకూడదని, రిపేర్ చేయాలంటే విద్యుత్ కట్ చేసిన తరువాతే చేయించాలన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు పడి ఉన్నచోట పిల్లలను ఆడనివ్వకూడదని హెచ్చరించారు. "కనబడని కరెంటు ప్రాణాన్ని హరించొచ్చు - జాగ్రత్తే రక్ష" అనే సందేశంతో ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి సూచనలు అందించాలని సూచించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి




- జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు
- పాల్గొన్న ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి, సీతక్క

**హైదరాబాద్, విశాలభారతి:**
వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్‌లు, గురుకుల పాఠశాలలను సీఎం ఆదేశాల మేరకు వారంలో ఒకటి, రెండుసార్లు సందర్శించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రివ్యూ మీటింగు జరిగింది. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. ఈ సమావేశం ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరగగా, మంత్రి సీతక్క, ప్రభుత్వ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించాలని మంత్రి సురేఖ చెప్పారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో పశువులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రివ్యూ మీటింగులో ఎంపీ పి. బలరాం నాయిక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్, రాహుల్ శర్మ, రిజ్వాన్ భాషా షేక్, ఆయా జిల్లాల ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.



## డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
సమస్యల పరిష్కారానికి డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశమైనట్లు నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. మున్సిపాల్ పరిధిలోని ఆయా వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ డిఈఈ రమాదేవి , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ రామకృష్ణ రెడ్డి, విద్యుత్ ఏ ఈ మణికంఠ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్య రత్న, డిప్యూటీ ఈఈ నరేశ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణిహారిక పాల్గొన్నారు.



## మహిళా సమాఖ్యలకు రూ. 5.5 కోట్ల రుణాలు పంపిణీ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు ఏర్పాటు చేసిన "స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించి మహిళా సమాఖ్యల కృషిని అభినందించారు. అనంతరం, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు రూ. 5 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ వారికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, మెప్మా అధికారులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా సమాఖ్యల నాయకురాళ్ళు పాల్గొన్నారు.



## వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**హయత్ నగర్, విశాలభారతి:**
డివిజన్ లోని ఆటో సాయి నగర్ లో శనివారం ఉదయం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , గతా 3,4 రోజులుగా పడుతున్న వర్షాల వల్ల రోడ్ల పై నీరు నిలిచి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని సమాచారం తో, సంబంధిత జి హెచ్ యం సి సిబ్బందితో వారు కాలనీలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు,ఈ సందర్భంగా వారు ఆటో సాయి నగర్లో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలువకుండా వరద నిట్టి కాలువ నిర్మాణమునకు లెవెల్స్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఇ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ సొసైటీ సేవలను వినియోగించుకోవాలి

**దేవరుప్పుల, విశాలభారతి:**
జీవనస్థితి గతుల వల్ల చదువు మధ్యలో మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ సొసైటీ ఓ వరం లాంటిదని వయోజన విద్య లైసెన్ ఆఫీసర్ ఏ విజయకుమార్ రెడ్డి అన్నారు. వయోజన విద్యపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండలంలోని జెడ్పీహెచ్ ఎస్ కామారెడ్డి గూడెం పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. మహిళా సమాఖ్యల ద్వారా నిరక్షరాస్యులు అయిన గ్రామీణ ప్రాంతాల వారిని అక్షరాస్యులను చేసే కార్యక్రమం ప్రారంభమవుతున్నదని, అక్షరాసుల ఎంపిక, వారికి పాఠాలు చెప్పే వాలంటీర్లో ఎంపిక పూర్తవుతున్న దశలో ఉన్నదని తెలిపారు.




## బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సులో పాల్గొన్న పాలకుర్తి నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:**
హైద్రాబాద్ లోని మల్లాపూర్ లో గల విఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ వి రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గంలోని పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, కొడకండ్ల, పెద్ద వంగర మండలాల బిఆర్ఎస్ వి నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పాల్గొని కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కాళేశ్వరం, బనకచర్ల వల్ల లాభనష్టాలను విద్యార్థి విభాగం నేతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన నాయకులు కొతి ప్రవీణ్, బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేష్, బిఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ వడ్లకోండ వినయ్, బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శులు సుధీర్, రాజ్ కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతిష్, గుండె రమేష్,దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, బిఆర్ఎస్ వి మండల అధ్యక్షులు పందెనబోయిన మధు, పోశాల పవన్, రాహుల్ నాయక్, సింహాద్రి, సిరాజ్, అనుదీప్, మహేష్, రాంబాబు, యాకూబ్ పాషా, శ్రీకాంత్, అరుణ్, జగన్, పరుషరాం, తండా ఉపేందర్, ప్రవీణ్, శివ కుమార్, సాయి, సన్ని, గణేష్,నరేష్,ప్రదీప్, శేఖర్, సతీష్, వేణు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సులో హరీష్ రావు

- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, విశాలభారతి:**
ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి, జై డిల్లీ, జై సోనియా, జై మోదీ అంటడు. కెసిఆర్ ను తలుచుకోకుండా రేవంత్ ప్రసంగం ఉండదు. ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి. ప్రజలు తిరగబడితే జిరాక్స్ కాపీ స్పీకర్ కు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి.
ఉద్యమ కారులపై తుపాకీ పెట్టి రైఫిల్ రెడ్డిగా మిగిలాడు తెలంగాణ ద్రోహుల చరిత్ర రాస్తే బాబు పేరు మొదలు, రెండోది రేవంత్ రెడ్డి. సింహాలు చరిత్ర చెప్పనంత కాలం, వేటగాడు చెప్పిందే కథ అన్నట్లు ఉంటది కెసిఆర్ పోరాటం, ఉద్యమం చరిత్రగా చెప్పాలి. లేదంటే అస్థిత్వం పై దెబ్బ పడుతుంది. అందరం ప్రజలకు వివరించాల్సి ఉంది. పుస్తకాల్లో కేసీఆర్ పేరు తొలగించాడు తెలంగాణ తల్లి విగ్రహం మార్చాడు బతుకమ్మ తొలగించాడు అంబేద్కర్ విగ్రహానికి ఏనాడు దండవేయలేదు. తెలంగాణ పోరాటం, ఉద్యమం చరిత్రను కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారు. ప్రపంచంలో ఏ పోరాటం అయినా యువత తోనే ప్రారంభం అవుతుంది 1969 ఉద్యమం, మలి దశ, కెసిఆర్ నాయకతత్వంలో జరిగిన పోరాటంలో యువత పాత్ర కీలకం
రాజకీయాల్లో ఎంతో మంది యువతను కెసిఆర్ తెచ్చారు. యువత నుండే నాయకత్వం పుడుతుంది. కెసిఆర్ గ విజనరీ నాయకుడు. రాజకీయ కక్ష సాధింపు నాకు వద్దు, తెలంగాణ ప్రగతి నాకు కావాలని చెప్పిన నాయకుడు, పని చేసిన నాయకుడు కేసీఆర్ నీళ్ళు, నిధులు, నియామకాలు ఉద్యమ ట్యాగ్ లైన్ గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించింది కేసీఆర్ 62 లక్షల బడ్జెట్ మూడు లక్షల దాకా తెచ్చింది కేసీఆర్ 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించింది కేసీఆర్ నీళ్ళు ఆంధ్రాకు, నిధులు రాహుల్ గాంధీకి, డిల్లీకి బాబుకు నీళ్ళు, రాహుల్ గాంధీకి నిధులు వెళ్తున్నాయి.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్నీ స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపా రావు పేర్కొన్నారు. శనివారం యాచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వినర్ అందెల శ్రీరాములు యాదవ్ , పాపారావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేకపోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టకొక పూటకో మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయిందనీ , కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలం లో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు స్థానాలు గెలవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండలం ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్,ఎన్నికల మండల కన్వినర్ మేకల యాదగిరి రెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య , గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్ , పగడాల శ్రీశైలం, మాజీ సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భార్య హత్య కేసులో నిందితుడి అరెస్టు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ గ్రామం,మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీ నందు భార్యను హతమార్చిన ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితుడు అయిన భర్త సాతుపాడి శ్రీను తండ్రి నారాయణను శనివారం ఉదయం కొత్తగూడ గ్రామం వద్ద అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## సీపీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి




జిల్లాకార్యవర్గసభ్యులు బచ్చనగోని గాలయ్య

**చౌటుప్పల్, విశాలభారతి:**
ఈ నెల 29 వ తేదీన వలిగొండ లో నిర్వహించే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం కోసం సిపిఐ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే%శీ%దుకు ప్రభుత్వాలు కృషిచేయాలనీ అన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లని పూర్తిచేయాలనీ, అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పతకాలు అందేలా చేయాలని, పైరవీలు లేని పాలనను అందించాలని కోరారు.
జిల్లా సమగ్రభివృద్ధి కోసం,ప్రజా పోరాటాల రూపకల్పనకు జిల్లా మహాసభ లో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని, ఈ మహాసభ కు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్,ఉడుత రామలింగం,ఏఐవైఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా,బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య,రోషణగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి,కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
27.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ



**నాచారం, విశాలభారతి:**
ఉప్పల్ నియోజకవర్గం నాచారం విలేజ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 300 మంది విద్యార్థులకు స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ స్టేషనరీ ఇవ్వడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం 6 వ డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పాల్గొని పిల్లలకు బుక్స్ స్టేషనరీ అందజేసినారు. వారికి స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు స్కూల్ టీచర్స్ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సాంసన్ పాస్టర్ లాజరస్ సొసైటీ సభ్యులు గంగారపు, సత్యపాల్, గ్రేస్, ఆర్థిల్ల, మేరీ,రమేష్, పాల్గొన్నారు .

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,
- స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి
- ప్రతి నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు మంజూరు




**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, రంగా రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ లోని తార కన్వెన్షన్ హాలులో అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు 10 వేల 50 మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 27 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబ సభ్యుల వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.తెల్ల రేషన్ కార్డులకు మంచి డిమాండ్ ఉందని, కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నందున రేషన్ కార్డులకు ప్రస్తుతం చాలా ప్రాధాన్యత ఉన్నదని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు.



## కార్గిల్ విజయ్ దివస్ సత్కార కార్యక్రమం

**సికింద్రాబాద్, విశాలభారతి:**
బీజేపీ తెలంగాణ ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్ ఆధ్వర్యంలో, రాష్ట్ర కన్వీనర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన గోపు రమణ రెడ్డి నాయకత్వంలో కార్గిల్ విజయ్ దివస్ సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. గోపు రమణ రెడ్డి నాయకత్వంలో, బీజేపీ సీనియర్ లీడర్ రాష్ట్ర కన్వీనర్ (ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్, తెలంగాణ) ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం ఆర్కే పురం ఆఫీసర్స్ కాలనీ (వైట్ హౌస్) వద్ద జరిగింది.

1999 కార్గిల్ యుద్ధంలో పోరాడి, పాకిస్తాన్‌పై భారత్ చారిత్రాత్మక విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన వీర జవాన్లను సత్కరించారు.సత్కరించబడిన మాజీ జవాన్లు రామ్ ప్రసాద్, బి.కె. వైష్ణవ్, ఎస్.బి. రాయ్, హెచ్.సి. పాండే, ఆర్.పి. ఠాకూర్, రమేష్ రాయ్, సురేష్ రాయ్, ఆర్.పి.ఐ. తివారి, ఎం. చౌదరి, ఎస్.ఆర్. శర్మ, లక్ష్మణ్ తివారి, ఎ.కె. సింగ్, విజయ్ మిశ్రా, డి.కె. కృష్ణమూర్తి, ఎం.ఎస్. ఝా, ఎన్.సి. ఘోష్, అవధేష్ మిశ్రా, వి.కె. ఝా, ఆర్.ఎన్. సింగ్, ఆర్.పి.ఐ. గుప్తా, కె.కె. ఝా, ఎ.కె. తివారి. ప్రధాన అతిథులు.. అడ్వకేట్ ప్రసన్న నాయుడు డా. విజయ రెడ్డి గోపు రమణ రెడ్డి అన్ని ప్రముఖులకు, రిటైర్డ్ ఆఫీసర్లకు, ఎక్స్-సర్వీస్‌మెన్ పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోపు రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి భారతీయుడికి గర్వకారణమైన రోజు. బీజేపీ తెలంగాణ తరఫున, మా దేశాన్ని కాపాడిన సైనికుల ధైర్యానికి, త్యాగానికి మా వందనాలు. వారి ధైర్యం, నిబద్ధత ఎప్పటికీ మనకు ప్రేరణగా ఉంటుంది అన్నారు.



## బీఆర్ఎస్వి సదస్సుకు బయలుదేరిన విద్యార్థి నాయకులు

**బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సు కోసం బజ్జూరి పిచ్చిరెడ్డి జెండా ఊపి ప్రారంభం**

**తెలంగాణ విద్యార్థుల సమస్యలపై చర్చకు ఉప్పల్‌లో బీఆర్ఎస్వి సదస్సు**

**కురవి, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నాయకత్వానికి నూతన దిశను అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సు ఈరోజు జూలై 26న హైదరాబాద్ ఉప్పల్‌లోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థి నాయకులు పాల్గొన్న ఈ సభ విద్య, ఉపాధి, యువత భవిష్యత్ అంశాలపై చర్చలకు వేదికగా నిలిచింది.

డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్వి యువజన బృందం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆదేశాలపై ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ వాహనాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి జెండా ఊపి ప్రారంభించగా, అక్కడి నుంచే ఉద్యమాత్మక శబ్దాలు మొదలయ్యాయి. ఈ బృందంలో గుగులోతు రవినాయక్, బానోత్ రమేష్, మాలోత్ సూర్య నాయక్, జక్కుల సందీప్, బాదావత్ సురేష్, పేర్ల గణేష్, బానోత్ గణేష్, గుగులోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు. వారు సదస్సులో చురుకుగా పాల్గొని విద్యార్థి సమస్యలపై తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై మద్దతు తెలుపుతూ, విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

# వర్షాన్ని లెక్కచేయని సేవా ధనులు

**విద్యుత్ సిబ్బందికి ప్రజల నుంచి ప్రశంసల వర్షం**

**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండా %-% బంగారి గూడెం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 11 కె.వి. విద్యుత్ లిఫ్ట్ లైన్ పై చెట్లు విరిగి పడడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. చీకటిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, విద్యుత్ శాఖ లైన్ మెన్ వంగ సోమయ్య, భాస్కర్, కట్టర్ శివ వర్షాన్ని లెక్కచేయకుండా వెంటనే రంగంలోకి దిగారు. రక్షణ పరికరాలేమీ లేకపోయినా, అత్యంత జాగ్రత్తతో చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వీరి సేవా తపన స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. “ఇలాంటి వర్షంలో బయటకు రావడం కష్టంగా ఉండగా, వీరు జీవ ప్రమాదాన్ని లెక్కచేయకుండా పనిచేశారు” అంటూ వృద్ధులు ప్రశంసించారు. చిన్నారులు చదువుకోవడానికి అవకాశం లభించినందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎస్‌జి డివిజన్‌కు చెందిన ఈ సిబ్బంది సేవా తత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రజల మద్దతుతో, సిబ్బంది కృషితో సామాజిక అనుబంధం మరింత బలపడుతోంది.





## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఆర్మూర్, విశాలభారతి:**
కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నందిపేట్ మండలంలోని చౌడమ్మ కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ సందీప్, దేవిదాస్, నరసయ్య వెంకటేష్ ,ప్రవీణ్, నాగేష్, రాజు, దేవేందర్, షాదుల్లా, శ్రీనివాస్, నవీన్ నాగరాజు, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలను దత్తత తీసుకున్న స్వచ్ఛంద సంస్థ

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని హరిజన కాలనీ దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలను హైదరాబాద్ మల్కాజ్ గిరిలోని మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వాళ్ళు దత్తత తీసుకొని పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్, కంప్యూటర్ సిస్టం, మైక్ సెట్,షూస్ ,టై, బెల్ట్, ఐడికార్డ్స్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నీలం నర్మద గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంనకు ముఖ్యఅతిథిగా దేవరుప్పుల మండల ఎంఈఓ శ్రీమతి గంటిపల్లి కళావతి మేడం గారు, కామారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జినుకల రాజేందర్ గారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిజన కాలనీ దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలకు అవసరమైన సంపూర్ణ సహకారం అందించిన మిషన్ మోడ్స్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ మోడ్స్ సంస్థ ప్రతినిదులు గౌతమ్ గారు మాట్లాడుతూ “మా శిష్యురాలు ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేయడం వలన తను అడగగానే మా సంస్థ ప్రతినిధులను సంప్రదించి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు.



## సాధువులకు గుడుల నిర్మాణం చేపట్టాలి

**మహబూబాబాద్, విశాలభారతి:**
గుడులేని సాధువులకు ప్రభుత్వం వెంటనే గుడుల నిర్మాణం చేపట్టాలని సాదుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో జరిగిన మూడు జిల్లాల సాధుల సమావేశంలో రాష్ట్రానికి విజ్ఞప్తి తీర్మానం చేశారు. పాత షెడ్‌లలో పూజలు నిర్వహిస్తున్న సాధువులు మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారని, భద్రతతో కూడిన గుడులు నిర్మించాలని సంఘం అధ్యక్షుడు అంగోతు రాజు సాదు, నాయకుడు బిచ్చు సాధు పేర్కొన్నారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్, భక్తుల కోసం సత్రాలు, నీటి సదుపాయాలు, మరుగుదొడ్ల అవసరం ఉన్నదని తెలిపారు. అర్చకులకు జీతాలు పెంచి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, లేకపోతే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## జాతీయతకు తొలి పాఠం.. స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ గర్వకారణం

**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ పట్టణ శివారులో నూతనంగా అభివృద్ధి చెందుతున్న స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ విద్యకు మాత్రమే కాకుండా దేశభక్తికి పునాది వేసే విద్యా క్షేత్రంగా నిలుస్తోంది. జూలై 26న స్కూల్ ప్రాంగణంలో కార్గిల్ విజయ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు జవాన్ల వేషధారణలో తులిపాటలు పాడుతూ దేశసేవపై తమ శ్రద్ధను చాటారు. ప్రిన్సిపాల్ దాసరి మధు మాట్లాడుతూ %-% “మన స్వేచ్ఛ వెనుక వీర జవాన్ల త్యాగాలే నిలిచున్నాయి. వారిని గుర్తు చేసుకోవడం మన బాధ్యత” అని తెలిపారు. విద్యార్థులు “కార్గిల్ వీరత” నాటికతో అలరించారు. చైర్మన్ కె.చంద్రమౌళి మాట్లాడుతూ, “దేశభవిష్యత్తు పాఠశాల గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది. అందుకే విద్యార్థుల్లో దేశభక్తి జాగృతం చేయడమే మా లక్ష్యం” అన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. నాలుగో తరగతి నుంచే జవాన్ల వేషధారణలో ర్యాలీగా నడిచిన విద్యార్థులను చూసి అందరూ గర్వంతో నిండిపోయారు. అమర జవాన్ పాత్రలో 7వ తరగతి విద్యార్థి కాళిదాస్ నటన అందరినీ కంటతడి పెట్టించింది. స్కూల్ టీచర్లు రచించిన “ఓ జవాన్” గీతం విద్యార్థుల హృదయాలను తాకింది. “జవాన్ జాతికి పునాది” అనే ఉపన్యాసం, “సైనికుడి కుటుంబం” నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్గిల్ యుద్ధ గాథలను వీడియోల ద్వారా విద్యార్థులకు చూపించారు. చివరగా జాతీయ గీతంతో ముగింపు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైనికుల త్యాగాలను స్మరించి “జై జవాన్ %-% జై భారత్” అంటూ నినదించారు. రిటైర్డ్ సైనికుడు ఒకరు తన అనుభవాలను పంచుకోవడం అందరినీ ఉల్లాసానికి గురి చేసింది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.